మారో ప్రజా సంకల్పం
Maro Praja Sankalpam • Main Edition

# టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల రౌడీయిజం ఇదిగో..

## ఎగబడండి.. నామినేషన్ పడనీకి లేదు



జమీల్ వస్తున్నాడా.. జమీల్ వస్తుండగానే ఎగబడండి.. ఆ నామినేషన్ పడనీకి లేదు. ఏముండదు ఆడ.. ఏదన్నా జరగనీ.. పడనీకి లేదు.ఆమె ఉందా ఇంకా.. ఓకే. ఎగబడి.. నిలబడి ఆపండి. ఆడొల్లొచ్చినా, మగోల్లొచ్చినా ఎవరొచ్చినా పడనీకి లేదు. ఇది నీకు ఛాలెంజ్.

- కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి

## రౌడీయిజం చేయాలి



మా రాయచోటిలో కూడా తెలుగుదేశం 20 ఏళ్ల చరిత్రలో మున్సిపాలిటీ పుడితే, ఒకప్పుడు నేను ఒక సీటు కోసం రాయచోటిలో కొట్లాడాను. ఇప్పుడు 44 వార్డులు గెలిపించుకున్నాం. అలాగే 68 ఎంపీటీసీలుంటే, 68 ఎంపీటీసీలూలు గెలిచాం. సర్పంచులు అయితే కుప్పం, మంగళగిరిని మించిపోయినా నేను. 72 గెలిచా, 85కు. ఇంకా 11 ఉన్నాయి. అన్నీ గెలుస్తాం 26వ తేదీ పోలింగ్‌లో. ఏదో గొప్పగా చెప్పడం లేదు, ఇది రౌడీజం అని ఎదుటోడు అంటాడు. నేను అనేది ఒకటే, మనము అన్నీ చేయాలి, రౌడీజం చేయాలి, మంచి చేయాలి, చెడ్డ చేయాలి. ఎదుటివాడు నిలబడకూడదు. అలా చేసి చూపించాం.

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

## మీరు కొడితే కేసుండదు.. వాళ్లు కొడితే కేసు ఉంటుంది



ఆ ఉద్యోగాలు మనతో ఉన్నవాళ్లకు వేస్తే వాళ్లకు ఇస్తాం. రేపు సీఎం రిలీఫ్ ఫండ్ గానీ, ఇంకే పని అయినా, ఏది కానీ ఉండదు. ఒకటి గుర్తుపెట్టుకోండి, మీరు కొడితే కేసు ఉండదు, వాళ్లు కొడితే కేసు ఉంటుంది. అర్థమైందా? మీరు.. వాళ్లు భయపెడుతున్నారు, వీళ్లు భయపెడుతున్నారు అనగానే.. పోలీసు వాళ్లు, ప్రభాకర్ మామయ్య ఏం చెబితే అది జరుగుద్ది. అది నేను చెప్పేశా ఆల్రెడీ.

- కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

## రేపు ఎవడు వస్తాడు.. ఎవడూ రాడు



నా మాట విను. నీకు ఎంత గౌరవంగా చూస్తానో చూస్తుండు. దీని వల్ల వచ్చేసింది ఏమీ లేదు.నా మాట విను. సింగిల్ మాట. డిస్కషన్ వద్దు. నా మాట గౌరవించు నీ ఇబ్బందులన్నీ తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ఇంక అందులో సందేహం లేదు.ఎవరు చెప్పినా వినను.డైరెక్ట్ నీకు మాట్లాడతాను.దీని వల్ల నీకు వచ్చిందేమీ లేదు కదా. భవిష్యత్తు అంతా మనమే కదా. ఇంకొకడు రేపు వస్తాడేటి? ఎవడూ రాడు కదా? ఆలోచించే టైమ్ కూడా లేదు. ఇవన్నీ ఒక్కరోజే ఉంటాయి. రేపటి నుంచి ఏమీ ఉండదు ఇంక.

- మంత్రి అచ్చెన్నాయుడు బెదిరింపులు